

# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 05 / సంచిక : 4 / నవంబర్ - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



## సంపూర్ణ అవగాహనతోనే మానసిక స్థిరత్వం



### రెవెన్యూ ఉద్యోగుల అవగాహన సదస్సులో డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్

### ఇన్‌చార్జి కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారి పర్యవేక్షణలో కార్యక్రమం

రోజూవారి ప్రణాళికలతో ఒత్తిడిని ఉద్యోగస్తులు జయించవచ్చునని నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ తెలియజేశారు.

నెల్లూరుజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారి నేతృత్వంలో రెవిన్యూ ఉద్యోగులకు తమ వృత్తిలో ఎదరవుతున్న ఒత్తిడిని ఎలా అధిగమించాలి, ఒత్తిడికి గురైనపుడు ఎలాంటి అనారోగ్యాల బారిన పడతారు, ఇందుకు సరైన పరిష్కారం కోసం నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ గారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమ దైనందిన కార్యక్రమాలని ప్రణాళిక ద్వారా కొంత ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునని, ఎదైనా చిన్న చిన్న సమస్యలను ఆప్తులతో పంచుకోవడం ద్వారా కొంత ఉపశమనం పొందవచ్చునని, వ్యాయామం, యోగాలు చేయడం ద్వారా సాధ్యమైనంత వరకు ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. ఆహారపు అలవాట్ల నియంత్రణ ద్వారా మరీ ముఖ్యంగా జంక్ ఫుడ్, మాంసాహారం వంటి వాటికి దూరంగా ఉండటం వలన రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వంటి వ్యాధులు రాకుండా కొంతమేరకు నివారించవచ్చునని తెలిపారు. మధుమేహం, రక్తపోటు కలిగిన వారు వైద్య సలహాలు పాటించడం ద్వారా పక్షవాతంను అరికట్టేందుకు అవకాశం ఉందన్నారు. కుటుంబంలో ఒకరికి బ్రెయిన్‌స్ట్రోక్ వస్తే ఆ కుటుంబం మొత్తం మానసికంగాను, ఆర్థికంగాను అనేక ఇబ్బందులకు గురిఅయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. సరైన అవగాహనతో ఒత్తిడిని జయించడం ద్వారా జీవితం ఉల్లాసంగా గడపవచ్చని తెలిపారు. అలాగే 30 సంవత్సరములు వయస్సు దాటిన వారందరూ క్రమం తప్పకుండా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులు



రాకుండా నివారించే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పురపాలక శాఖామాత్యుల ఓఎస్‌డి పెంచలరెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవనశైలి, ఆహారపు నియమాలతో పాటు వృత్తి పరంగా ఎదరయ్యే సమస్యలతో అనేక మంది గుండె పోటు, పక్షవాతం తోపాటుగా బీపి, షుగర్ వంటి జబ్బులతో చిన్న వయస్సులోనే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి వారికి ఈ అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ సందర్భంగా రెవిన్యూ శాఖను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లాలోని ఇతర శాఖల ఉద్యోగస్తులు కూడా ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు.

ఈ కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆలోచన వచ్చిందని, ఉద్యోగస్తులు వృత్తిరీత్యా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తను చాలా దగ్గర్నుంచి చూస్తున్నానని ఇటువంటి వారికి ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వారిని పూర్తి ఆరోగ్యవంతులను చేయడమే కాకుండా, ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆనందంగా ఉంటుంది అనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తానని ఇందుకు సహకరించిన ఓఎస్‌డి పెంచలరెడ్డి గారికి, నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ గారికి, ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారికి ఇతర బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి నారాయణ హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, డిఆర్‌ఓ వెంకటసుబ్బయ్య, నారాయణ హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధితో కలత చెంతవద్దు, ఇది సాధారణ వ్యాధే



షుగర్ వ్యాధితో కలత చెందవద్దని, ఇది సాధారణ వ్యాధేనని ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద తెలియజేశారు. శనివారము నారాయణ హాస్పిటల్ నందు జరిగిన విలేఖరుల సమావేశంలో డా॥ సునంద మాట్లాడుతూ గతంలో 50సం॥లు పై బడిన వారు మాత్రమే అధిక శాతం మధుమేహ వ్యాధిగ్రస్తులు అయ్యేవారని, ప్రస్తుత ఆధునిక జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్లు తదితర కారణాలతో చిన్నపిల్లలకు కూడా షుగర్ వ్యాధిగ్రస్తులవుతున్నారు. చిన్న వయస్సులో షుగర్ వ్యాధిగ్రస్తులు మరియు షుగర్ వ్యాధి కలిగిన మహిళలు, ఈ షుగర్ వ్యాధిని చాలా తీవ్రంగా పరిగణిస్తూ తమ వ్యాధి గురించి సమాజానికి తెలుస్తుందని, తీపి పదార్థములు తినడం, సరైన నియమాలు పాటించడం లేదన్నారు. కేవలం మందులు మాత్రమే షుగర్ వ్యాధిని నియంత్రించవని,

మిగతా 2వ పేజీలో...

## పురోగమనంలో ఇది 12వ వసంతం

### పట్టా పుచ్చుకున్న దంత విద్యార్థుల ఆనందం



నారాయణ దంత కళాశాల 12వ గ్రాడ్యుయేషన్ డే ను నవంబర్ నెల 12వ తేది 2017న నారాయణ మెడికల్ కాలేజ్ క్యాంపస్ లోని వెల్కమ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. 2017లో ఉత్తీర్ణత సాధించిన 89 మంది బీడీఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ డిగ్రీలను అందుకున్నారు.

ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ శ్రీ రామచంద్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా॥ త్యాగరాజన్ గారు, ప్రొఫెసర్ ఆఫ్ ఎమినెన్స్ & డీన్ (రీసెర్చ్) ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రొఫెసర్ డా॥ జి. సుబ్రమణ్యం, నారాయణ వైద్య విద్యా సంస్థల డైరెక్టర్, డా॥ ఎన్. శివకుమార్, డీన్(అకడమిక్స్), డా॥ బి. అజయ్‌రెజినాల్డ్, ప్రిన్సిపాల్, నారాయణ దంత వైద్య కళాశాల ఇంకా ఇతర వైద్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు విద్యార్థులను

మిగతా 2వ పేజీలో...


2వ పేజీలో... మూర్ఛవ్యాధిపై పరిపూర్ణ అవగాహన

3వ పేజీలో... చలి పులితో జరబద్రం

4వ పేజీలో... ట్రకియల్ స్టెనోసిస్ ప్రశ్నా - సమాధానం

5వ పేజీలో... నడకవల్ల వనగూరే ప్రయోజనాలు

6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డా॥ గంగాధర్ బెల్వాడి |
| స్వస్థలం | : ధార్వాడ, కర్ణాటక |
| ఎంబీబీఎస్ | : కర్ణాటక మెడికల్ కాలేజి, హుబ్లీ, కర్ణాటక యూనివర్సిటీ, ధార్వాడ (1981) |
| ఎం.డి | : కర్ణాటక మెడికల్ కాలేజి, హుబ్లీ, కర్ణాటక యూనివర్సిటీ, ధార్వాడ (1985) |
| అనుభవం | : అసిస్టెంట్ ప్రొఫెసరగా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్ & హెచ్‌వోడి గా మరియు 2 సంవత్సరములు వాణివిలాస్ హాస్పిటల్, బెంగుళూరు మెడికల్ కాలేజి, బెంగుళూరులో మెడికల్ సూపరింటెండెంట్ గా మొత్తం 32 సంవత్సరములు |
| ప్రస్తుతం | : నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని పిడియాట్రిక్ విభాగం నందు ప్రొఫెసర్ & హెచ్‌వోడిగా. |
| ఎగ్జామినర్ | : ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర లోని వివిధ విశ్వవిద్యాలయాలు |
| ప్రసంగం | : పలు రాష్ట్రీయ, జాతీయ సమావేశాల్లో |
| సమర్పణ | : 3 అంతర్జాతీయ పబ్లికేషన్స్, 2 జాతీయ పబ్లికేషన్స్ |
| సభ్యత్వం | : IAP (Indian Academy of Paediatrics)<br>NNF (National Neonatology Form)<br>BPS (Bangalore Paediatrics Society)<br>(ఇండియన్ అకాడమి ఆఫ్ పిడియాట్రిక్స్) |
| నినాదం | : మానవ సేవే మాధవ సేవ |







## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25

ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)

డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)

డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)

డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)

సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)